**పదవి విరమణ, ఉద్యోగానికి కానీ జీవితానికి కాదు**




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 64 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 02 మార్చి 2026



# ఇరాన్ సుప్రీం ఖమేనీ హత్య

**• ఇరాన్‌లో ఖమేనీ మృతి.. లక్నోలో నిరసనలకు పిలుపునిచ్చిన ముస్లిం సంఘాలు**

- అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- మొత్తం 201 మంది మృతి
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ట్రంప్
- ఫోటోలు విడుదల చేసిన వైట్‌హౌస్
- మధ్యప్రాచ్యంలో భయం..భయం
- దాడుల్ని ఖండించిన రష్యా, చైనా

**టెహ్రాన్,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడులను, ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసనలకు పిలుపునిచ్చాయి ఇండియాలోని పలు ముస్లిం సంఘాలు. ఈ మేరకు అన్ని ముస్లిం సంఘాలు ఖమేనీ మృతికి సంతాపం తెలపాలని, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించాలని లక్నోలోని మౌలానా జవ్వాద్ పిలుపునిచ్చాడు. మరోవైపు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ (ఏఐఎంపీఎల్‌బీ) జనరల్ సెక్రెటరీ మౌలానా యాసూబ్ అబ్బాస్ కూడా దీనిపై స్పందించాడు. ఆదివారం సాయంత్రం లక్నోలోని చోటా ఇమాంబారా దగ్గర భారీ నిరసనలు, సంతాప సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించాడు. అంతేకాదు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని మిగతా2లో...




# సెమీస్‌కు భారత్

**• విండీస్‌పై 5 వికెట్లతో ఘన విజయం • ఛేదనలో దంచికొట్టిన సంజు శాంసన్ • వెస్టిండీస్195/4భారత్ 199/5**

**న్యూఢిల్లీ,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఉత్కంఠకు తెరపడింది. కరీబియన్లతో నాకౌట్ ఫైట్‌లో ఆతిథ్య భారత్ పైచేయి సాధించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో విండీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఛేదనలో సంజు శాంసన్ (97 నాటౌట్) అర్ధ సెంచరీతో చెలరేగగా, తిలక్ వర్మ (27) రాణించాడు. టీ20 ప్రపంచకప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తలపడనుండగా.. రెండో సెమీస్‌లో భారత్‌తో ఇంగ్లాండ్ ఢీకొట్టనుంది.కోల్‌కతా , కోల్‌కతా ఉత్కంఠరేపిన సూపర్8 పోరులో వెస్టిండీస్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ సంజు శాంసన్ (97 నాటౌట్, 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగటంతో 196 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. తిలక్ వర్మ (27, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17) విలువైన ఇన్నింగ్స్‌లు మిగతా2లో...

## వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

**- ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు సరెండర్**




## తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్‌తోపాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు మిగతా2లో...

# మూసీ సుందరీకరణ చేయండి

**• ఇండ్లను ధ్వంసం చేయొద్దు • ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతిచ్చింది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ • గంధంగూడ నుంచి మధుపార్క్ వరకు మూసీ బాధితులకు అండగా పాదయాత్ర**




**హైదరాబాద్,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షాకోట్ గంధం గూడ, కేకే నగర్-2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు మిగతా2లో...



# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

**• 18 మంది మృతి • డెటోనేటర్‌కు వైర్‌ను కలుపుతున్న సమయంలో ఘటన • కార్మికులను చుట్టుముట్టిన మంటలు**

**నాగ్‌పూర్ మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 18 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు మిగతా2లో...



## భారతదేశ డీఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

**- సిజెఐ జస్టిస్ సూర్యకాంత్**

**విజయవాడ:మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** న్యాయాన్ని అందించడంలో మధ్యవర్తిత్వం అనేది ఒక ముఖ్యమైన సాధనమని, దీన్ని కేవలం ప్రత్యామ్నాయంగా కాకుండా ప్రాధాన్యత కలిగిన పద్ధతిగా చూడాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విజయవాడ పటమటలోని అంత్రా లక్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ సింపోసియం ఆన్ మీడియేషన్ డైలాగ్ యాస్ కార్నర్ స్టోన్ ఆఫ్ జస్టిస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయంగా తాను భావిస్తున్నానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి మిగతా2లో...

## 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు

**దళారుల 'దగా'పై ఉక్కుపాదం బాధితులకు 'సర్కారు' దన్ను**

**'అండగా నిలుస్తాం.. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది' : వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి హామీ**




## ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..



**హైదరాబాద్,01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హత్యను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఖండించారు. ఖమేనీ హత్య నిరంకుశ చర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమేనీ హత్య నిరంకుశమైంది. నైతిక విలువలు, మిగతా2లో...

# సెమీస్‌కు భారత్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40, 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు,3 సిక్స్‌లు), రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ఛేదనలో చెలరేగిన సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. **చెలరేగిన శాంసన్** భారత్ లక్ష్యం 196 పరుగులు. భీకర ఫామ్‌లో ఉన్న భారత్‌కు పెద్ద కష్టం కాదు. కానీ అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) రెండేసి బౌండరీలు బాదినా వికెట్ నిలుపుకోలేదు. 41/2తో భారత్ కష్టాల్లో కూరుకోగాఁడ సంజు శాంసన్‌తో కలిసి సూర్య కుమార్ యాదవ్ (18) విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. పవర్‌ప్లే తర్వాత దూకుడుగా ఆడిన సూర్య, సంజు.. విండీస్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. సూర్యకుమార్ యాదవ్ అవుటైనా.. తెలుగు తేజం తిలక్ వర్మ (27)తో కలిసి సంజు శాంసన్ అదరగొట్టాడు. ఈ ఇద్దరు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లో సంజు శాంసన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా.. భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించింది. పవర్‌ప్లేలో అకీల్ హుసేన్, మిడిల్ ఓవర్లలో షమర్ జొసెఫ్ వికెట్లు పడగొట్టి ఉత్కంఠ పెంచినా.. సంజు శాంసన్ ఓ ఎండ్‌లో బలంగా నిలబడ్డాడు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (17) వికెట్ పడినా.. శివం దూబె (8 నాటౌట్)తో కలిసి సంజు శాంసన్ లాంఛనం ముగించాడు. **విండీస్ సమిష్టిగా** టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పవర్ హిట్టర్లతో కూడిన విండీస్ బ్యాటింగ్ లైనప్ సమిష్టిగా రాణించింది. ఓపెనర్లు షాయ్ హోప్ (32), రోస్టన్ ఛేజ్ (40) తొలి వికెట్‌కు అదిరే ఆరంభం అందించారు. షిమ్రోన్ హెట్‌మయర్ (27), రూథర్‌ఫోర్డ్ (14) సిక్సర్లతో ఎదురుదాడి చేసినా.. ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్) ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అందరూ మెరవటంతో విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జశ్‌ప్రీత్ బుమ్రా (2/36), వరుణ్ చక్రవర్తి (1/40), హార్దిక్ పాండ్య (1/40) వికెట్లు పడగొట్టారు.

# మూసీ సుందరీకరణ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితు లతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బాధితులతో మాట్లా డుతూ వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ మూసీ సుందరీకరణ ముఖ్యమే కానీ ఇండ్లను ధ్వంసం చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిం చారు. 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేయడం తగదన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమ తులు ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లు లు చెల్లిస్తు న్నారని తెలిపారు. నిర్మించుకున్న ఇండ్లపైన ఈఐఎంలు, అప్పులు ఉన్నాయ న్నారు. అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దని తెలిపారు. సుందరీకరణ పేరుతో వేలకోట్ల రూ.లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.16వేల కోట్లతో సుందరీకరణ చేయొచ్చని డీపీఆర్ ప్రజెంటేషన్ చేశామ న్నారు. రేవంత్‌రెడ్డి దగ్గర ఇలాంటి డీపీఆర్ లేదా అని ప్రశ్నించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామ న్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్ల గూడ, నార్సింగి అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్, మందా రవీందర్‌రెడ్డి, ముక్తార్ పాషా, విష్ణు వర్ధన్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మా ఇండ్లను కూల్చొద్దని సీఎంకు చెప్పండి : చిన్నారి** మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లను కూల్చొద్దని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని, కావాలంటే నా కిడ్డీ బ్యాంకు, బొమ్మ తీసుకో వాలని ఓ చిన్నారి ఏడ్చుకుంటూ ఇండ్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కేటీఆర్‌ను కోరాడు.

# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

శిథిలాల కింద చిక్కుకున్నట్టు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మృతదేహాలు గుర్తుపట్ట లేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటించడంతోపాటు, ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. భద్రతా ప్రమాణాల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర సాంకేతిక లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభు త్వం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారతదేశ డిఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

(మొదటి పేజీ తరువాయి)

మధ్యవర్తిత్వాన్ని పురాతన కాలం నుంచీ మన దేశంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం అనేది భారతదేశ డిఎన్ఎలోనే ఉందని, వేల ఏళ్ల నాటి చరిత్ర దీనికి ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు పాండవులకు, కౌరవులకు మధ్య శాంతి కోసం చేసిన ప్రయత్నాన్ని మొదటి అధికారిక మధ్యవర్తిత్వంగా ఉదహరించారు. మధ్యవర్తిత్వాన్ని కోర్టులు కచ్చితంగా అందరికీ తెలిసేలా చేయాలని, 2023లో వచ్చిన మధ్యవర్తిత్వ చట్టం వల్ల దీనికి ఒక చట్టబద్ధత లభించిందని, దీనిద్వారా జరిగే పరిష్కారాలు కోర్టు డిక్రీతో సమానంగా అమలు చేయబడతాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మీడియేషన్ విషయంలో ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రితో చేసిన మీడియేషన్ విజయవంతమైందన్నారు. ఎపి ప్రభుత్వం రైతులతో జరిపిన చర్చలు ఫలితమే అమరావతి అని పేర్కొన్నారు. మీడియేషన్‌ను లీగల్, ప్రొఫెషనల్ కల్చర్‌లో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జడ్జిగా ఉన్న సమయంలో అమెరికాలో సెటిల్ అయిన ఒక వ్యక్తి వారసత్వ ఆస్తి గురించి తనను ఓ న్యాయవాదిగా సంప్రదించారని తెలిపారు. ఎందుకు మీరు మీ సోదరునితో మాట్లాడకూడదని తాను చెప్పానని, ఆరు నెలల తర్వాత ఆయన కనిపించి నా ఫ్యామిలీనీ, నా సోదరుడిని నేను దూరం చేసుకోలేదని చెప్పారని వివరించారు. మీడియేషన్‌కు ఉన్న శక్తి అలాంటిదని అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జితేంద్రకుమార్ మహేశ్వరి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం–2023 న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గిస్తుందన్నారు. న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ఒక సంస్కరణగా మారి, తక్కువ ఖర్చుతో త్వరగా న్యాయం అందించే మార్గంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎపి లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా దాదాపు రెండు లక్షల కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్. భట్టి, జస్టిస్ జోరుమాల్యా బాగ్చీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సాయి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జిల్లా జడ్జిలు, జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు, బెజవాడ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు



**ఖమ్మం,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతీ పేదవాడికి ఈ నెల 15 లోపు ఇండ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం' అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఖమ్మం ఐడీఓసీలో ఆదివారం బాధితులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. **డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ..** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేండ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. **చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు..** గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతు న్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. కేవలం ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రయినేజీతో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నియో జకవర్గాల వారీగా బాధితులను గుర్తించి, వారి ప్రాంతాల్లోనే పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. **శవాల మీద చిల్లర ఏరుకోవద్దు..** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నేతలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చొని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని దుయ్య బట్టారు. మీ పార్టీ ఏదైనా సరే.. నిజమైన పేదలైతే ప్రభుత్వం ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. **అర్హులకే పట్టా.. మార్చి 15 'డెడ్ లైన్'** గతంలో లబ్దిపొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ నెల 15న తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల ఆర్డర్లు అందజేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ సుప్రీం ఖమేనీ హత్య

(మొదటి పేజీ తరువాయి)

నెతన్యాహు దిష్టిబొమ్మలు దహనం చేస్తామని కూడా ప్రకటించాడు. ఖమేనీ మృతికి నిరసనగా దేశంలోని షియా వర్గం ముస్లింలు మూడు రోజులు సంతాపం ప్రకటించాడు. ఈ సందర్భంగా అందరూ నల్ల రంగు బ్యాడ్జీలు, దుస్తులు ధరించాలని, ఇంటిపై నల్ల రంగు జెండాలు ఎగరేయాలని, ప్రత్యేక ప్రార్థనలు జరపాలని కూడా అబ్బాస్ పిలుపునిచ్చాడు. ఏఐఎంపీఎల్‌బీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, లక్నో షహర్ ఖాజీ మౌలానా ఖలిద్ రషీద్ మాట్లాడుతూ ఖమేనీని అంతమొందించడాన్ని ఖండించాడు.అంతర్జాతీయ సమాజం ఈ దాడిని ఖండించాలని కోరాడు. సున్నీ ముస్లింలు కూడా మసీదుల్లో ఖమేనీకి ప్రత్యేక ప్రార్థనలు జరపాలని సూచించాడు. మరోవైపు షియాకు చెందిన మౌలానా కల్బే జవ్వాద్ ఖమేనీ హత్యను ఖండించాడు. ఆయనను చంపడం శతాబ్దంలోనే అతిపెద్ద విషాద ఘటనగా అభివర్ణించారు. మరికొందరు ముస్లిం లీడర్లు కూడా ఖమేనీ హత్యను ఖండించారు. ఈ మేరకు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

# వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

**రాయ్‌పూర్ మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్పెషల్ జోన్ కమిటీ స్థాయి సభ్యుడు వికాస్ సహా 15మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా ఉన్నారు. మహాసముంద్ జిల్లాలో భద్రతా సిబ్బంది ఎదుట వారంతా లొంగిపోయారని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదివారం తెలిపారు. రాయ్ పూర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన వారంతా బలంగిర్– బర్గఢ్– మహాసముంద్ విభాగానికి చెందిన వారని, ఈ విభాగం ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు వికాస్ మావోయిస్టు సంస్థ వెస్ట్ సబ్–జోనల్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వారి నుంచి ఎకె–47 రైఫిల్స్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్ఎస్), రెండు ఐఎన్ఎస్–ఎస్ రైఫిల్స్, మూడు 303 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత రెండేళ్లలో 532మంది మావోయిస్టులు మరణించగా, 2,700మందికి పైగా లొంగిపోయారు. సుమారు రెండు వేలమందిని అరెస్ట్ చేశారు.

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని తెలిపారు.ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని రేవంత్ ఆకాంక్షించారు.

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ చట్టాలు ఉల్లంఘించి హత్య చేశారు. ఖమేనీ కుటుంబానికి, ఆయన సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి. రష్యా ఎప్పుడూ ఖమేనీని గుర్తుంచుకుంటుంది. ఆయన తన అద్భుతమైన పాలనతో ఇరుదేశాల మధ్య సంబంధాల పెంపునకు కృషి చేశారు" అంటూ పుతిన్ పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌కు పుతిన్ తన సంతాప సందేశాన్ని పంపించారు. ఖమేనీ హత్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సమాచార లోపంతోనే శారదా పీఠం

# భూములపై గందరగోళం


● పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుంటాం ● మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు ● పీఠానికి అండగా ఉంటాం : శారదాపీఠం

భూముల్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని చెప్పారు. తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దానికోసం తమకేం భేషజాలు లేవని అన్నారు. దానిలో భాగంగానే శారదాపీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామనీ, స్థానికులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# రేపు యాదగిరిగుట్ట ఆలయం మూసివేత



**యాదగిరిగుట్ట,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

# పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

### అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం .. డా శ్రీకాంత్ రాజు



**వరంగల్,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. Sunday warangalలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

# 8న హనుమకొండ మూకాంబిక జ్యోతిష్యాలయంలో ధన్వంతరి హోమం



**హనుమకొండ మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మార్చి 8న హన్మకొండ ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట లో ధన్వంతరి హోమం కార్యక్రమం ఉంటుందని, అనంతరం గవ్వల ప్రశ్న ద్వారా జ్యోతిష్యం చూడబడనని ఓరుగల్లు ప్రజలు సద్వినియం చేసుకోవాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డా॥ కె, విష్ణు నంబూద్రి తంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జాతక పరిశీలన చేసి కేరళ గవ్వల ప్రశ్న ద్వారా గ్రహ దోశ నివారణకు శాంతి, హోమములు చేయుడును. ధన్వంతరి హోమం ఎందుకు చేయాలి? చేయడం వలన కలిగే ఫలితాలు హోమం జరుగు తేది. 08.03.2026 (ఆదివారం), ఉవ5.00 గంటలకు స్థలం: ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ. 1) హిందూ విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి దీర్ఘాయువు, ఆరోగ్యానికి దేవత, భగవంతుడు దేవతలకు వైద్యుడు, ఆయుర్వేద వేదమైన ఆయుర్వేదానికి దేవుడు, కాబట్టి రోగులు, వైదులు ఇద్దరూ భగవంతుడిని పూజిస్తారు. వ్యాధికి చికిత్సతోపాటు వైద్య దేవుడైన ధన్వంతరి దేవుడిని ప్రార్థించడం మరియు ధన్వంతరి హోమం చేయడం చాలా ప్రయోజకరంగా ఉంటుందని, మన ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ఇది ప్రధాన వ్యాధులు లేదా శారీరక మరియు మానసిక, అనారోగ్యాల నుండి కోలుకోవడంలో కూడా సహాయపడుతుంది. ధన్వంతరి హోమం చేయడం ద్వారా అన్ని రకాల వ్యాధులు నయమవుతాయని, ధీర్ఘాయుష, ఆరోగ్యం లభిస్తాయన్నారు. ఆరోగ్య రుగ్మతలకు శక్తివంతమైన నివారణ, వ్యాధులు, ఇబ్బందులు, చింతలను అధిగమించడంలో సహాయపడుతుందని, ఈ హోమం శాంతి, శక్తి స్థాయిని మెరుగుస్తుంది. మన కర్మ దశలను కూడా తొలగిస్తుందన్నారు. 2) ధన్వంతరి హోమం ఔషధ మొక్కలను ఉపయోగించి నిర్వహిస్తా రు. ఇది శరీరమంతా ఔషధ గుణాలను విడుదల చేస్తుంది. తద్వారా శారీరక రుగ్మతలను తగ్గిస్తుంది. ధన్వంతరి హోమం మన జాతక చక్రం నుండి మృత్యువు అనే దుష్టత్వాన్ని తొలగిస్తుంది. శ్రీ మహావిష్ణువు మోక్ష మంత్రం అని కూడా పిలువబడే ధన్వంతరి మంత్రం. మరణ భయాన్ని తొలగిస్తుందని, వివిధ కారణాల వల్ల కలిగే అసహజ మరణాల నుండి మనలను రక్షింస్తుంది. ఈ హోమం చేసుకోవడం వలన మరణ భయాన్ని అధిగమించడంలో తోడ్పాడు తుంది. ఇది నవగ్రహాల దుష్ప్రభావాలను తగ్గిస్తుంద న్నారు. 3 సంవత్సరాల జీవితాన్ని పొందేలా చేస్తుంద న్నా రు. 8న ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డాక్టర్ కె, విష్ణు నంబూద్రి తంత్రి కోరారు. మరిన్ని వివరాలకు 738263 3461/9676446572 సంప్రదించాలన్నారు.

# అక్రమ ఇసుక బండ్ల బీభత్సం ఏటూరునాగారం రహదారిపై పెరిగిన రోడ్డు ప్రమాద ముప్పు

### వాజేడు వెంకటాపూర్ రొయ్యూరు ప్రధాన రహదారిపై ఇసుక పేరుకుపోయి తరచూ ప్రమాదాలు

### స్కిడ్ అవుతున్న ద్విచక్ర వాహనాలు గాయాలపాలవుతున్న ప్రయాణికులు

### చర్యలు తీసుకోకపోతే భారీ ప్రమాదం తప్పదని స్థానికుల హెచ్చరిక



**ఏటూరునాగారం,మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల పరిధిలోని ఎక్కిల ఆకుల వారి ఘనపూర్ నుంచి వాజేడు వెంకటాపూర్ రొయ్యూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై రోజురోజుకూ రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, బండ్ల నిర్లక్ష్య ధోరణి కారణంగా రోడ్డుపై భారీగా ఇసుక పేరుకుపోయి, ద్విచక్ర వాహనదారులు తరచూ స్కిడ్ అయి కిందపడిపోతున్నారు. ప్రత్యేకించి మలుపులు ఉన్న ప్రాంతాల్లో రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక ప్రమాదానికి ఆహ్వానం పలుకుతోంది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో పలువురు ప్రయాణికులు గాయాలపాలైనట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో పరిస్థితి తీవ్రంగా ఉండి ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితులు కూడా ఎదురవుతున్నాయి. ఈ ప్రధాన రహదారి ఇరువైపులా దట్టమైన చెట్లు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు సకాలంలో కనిపించకపోవడం, మలుపుల వద్ద ప్రమాద ముప్పును మరింత పెంచుతోంది. అదే సమయంలో రోడ్డుపై ఇసుక పేరుకుపోవడం వల్ల వాహనాలు అదుపుతప్పే ప్రమాదం మరింత ఎక్కువగా ఉంది. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదంగా మారే పరిస్థితి నెలకొంది.

**నిత్యం భారీ వాహన రాకపోకలు ఎప్పుడైనా ఘోర ప్రమాదం**

ఈ మార్గం మీదుగా నిత్యం ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, ఇతర భారీ వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో ఎప్పుడైనా భారీ రోడ్డు ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించకపోతే పరిస్థితి చేజారిపోతుందని హెచ్చరిస్తున్నారు.

**అక్రమ ఇసుక రవాణానే ప్రధాన కారణం**

ఈ రహదారిపై ప్రమాదాలకు ప్రధాన కారణం అక్రమ ఇసుక తరలింపేనని స్థానికులు స్పష్టంగా చెబుతున్నారు. బండ్ల ద్వారా ఇసుక తరలిస్తుండగా రోడ్డుపై విరివిగా





జారిపడడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని అంటున్నారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకోకపోవడం వల్లే సమస్య తీవ్రరూపం దాల్చిందని విమర్శిస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకను వెంటనే తొలగించి, అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ మార్గంలో రోడ్డు భద్రత చర్యలు, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే, ఈ రహదారి మరో ప్రమాదాలకు వేదిక కావడం ఖాయమని స్థానికుల ఆవేదన.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మార్గదర్శకం

**- సంస్మరణసమానత్వాల కోసం పోరాటం కొనసాగాలి**

**- ఖమ్మంలో మాదిగ దండోరా నాయకుల పిలుపు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమానత్వం, హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు ఈ తరానికి స్ఫూర్తి అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (దళిత రత్న) స్పష్టం చేశారు. ఆదివారం మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ సమీపంలోని సావిత్రిబాయి పూలే ప్రాంగణంలో ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదిగలపై కొనసాగుతున్న అన్యాయాలు, వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలే మన కార్యాచరణ అని, వారి త్యాగాలను మాటలకే పరిమితం చేయకుండా హక్కుల సాధన కోసం నిరంతర పోరాటంగా మార్చాలని నాయకులు స్పష్టం చేశారు. సామాజిక సంస్కరణ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే అమరవీరులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాములు మాదిగ, జనార్ధన్ మాదిగతో పాటు పలువురు దండోరా నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు. నినాదాలు, నిబద్ధతతో కార్యక్రమం ఉద్యమ వాతావరణంలో సాగింది.



# కల్లుగీత కార్మికులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

**● ఏటూరునాగారం గీతకార్మిక ఉపాధ్యక్షుడు మెరుగు రఘు గౌడ్ ఆవేదన**



**ఏటూరునాగారం, మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ హామీని తక్షణమే అమలు చేయాలని ఏటూరునాగారం గీతకార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మెరుగు రఘు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం గీతకార్మికుల సమస్యలను గుర్తించి, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుందని ఆయన గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం వయస్సు దాటుతున్న అనేక మంది కార్మికులకు పెన్షన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టసాధ్యమైన వృత్తిలో ఎన్నో సంవత్సరాలు శ్రమించిన గీతకార్మికులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న తమ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీతకార్మికుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని గీతకార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని మెరుగు రఘు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## పదవి విరమణ, ఉద్యోగానికి కానీ జీవితానికి కాదు



**హైదరాబాద్, మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఉద్యోగికి, పదవి విరమణ అనేది ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, మిగిలిన శేష జీవితాన్ని, కుటుంబ సభ్యులకు, కేటాయించాలని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ జాన్ కలరేకల్ పేర్కొన్నారు, ఈ మేరకు ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు సేవలు అందించిన ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ఏ నీరజ, సబీనా, కేజీయ విజయ్ కుమార్ లకు పదవి విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రదర్ జాన్ కలరేకల్ మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులుకు సేవలందించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా, తీర్చిదిద్దేందుకు కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. ఇంతటి సేవలు అందించి, పదవి విరమణ పొందడం కొంతమేరకు బాధ కలిగిందన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత హోదాలో కొనసాగడం గొప్ప విషయం అన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం లిటిల్ ఫ్లవర్ పాఠశాల గొప్పతనం అని ఆయన కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన నలుగురు ఉపాధ్యాయులను లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీపి, వైస్ ప్రిన్సిపల్ అపోలీ డిసోజా, కరస్పాండెంట్ బ్రదర్ జై కబ్ మతాలి కునాల్ ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యా యులు అజిత్, రమేష్, శ్రీధర్, దీప్తి దేశ్వాల్, అభిలాష్, నీతో పాటు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే వర్గీకరణ

**● ఘనంగా మాదిగ అమరవీరుల సంస్కరణ సభ**



**కల్లూరు, మార్చి 1( పిసిడబ్ల్యూ న్యూస్) :**అమరుల త్యాగ ఫలితమే వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు .మార్చి 1 అమరుల సంస్మరణ దినం సందర్భంగా మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ లో టౌన్ అధ్యక్షులు ఆదూరి కిరణ్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్కరణ సభ ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ ఒకటో వీధిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కొరకు పోరాటం చేసి ఈ పోరాటంలో ఎందరో మాదిగ ఉద్యమకారులు ప్రభుత్వ నిర్బంధాలకు దెబ్బలకు ఆత్మ బలిదానాలు జరిగాయని వారి పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అందుకే మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని అన్నారు. అమరవీరుల పోరాట ఫలితమే ఈరోజు వర్గీకరణ ఫలాలను మాదిగ బిడ్డలు పొందుతున్నారని వారికి మనం రుణపడి ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డివి ,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, ఖమ్మంపాటి వీరస్వామి,ఖమ్మంపాటి శ్రీనివాసరావు,మాతిపోగు రాము, యంగల పెంటయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, గుర్రాల సుధీర్ కుమార్, బొక్కా వెంకటేశ్వర్లు,బొల్లేపోగు కృష్ణ పరిగడుపు రాము,కొండూరి కిరణ్ కుమార్,ఖమ్మంపాటి నాగేశ్వరరావు కొరకొప్పు ప్రసాద్, మల్లాది బసవయ్య,కంచపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును కలిసిన నీరుకొండ ఉషారాణి




**ఖమ్మం, ప్రతినిధి మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరై వేడుకలకు శోభను చేకూర్చారు. ఉత్సవాల్లో భాగంగా "అటల్ జీకి అక్షర నీరాజనం" కవితా సంకలనం పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్‌పేయి రాజకీయ జీవితం, దేశ అభివృద్ధికి చేసిన విశిష్ట సేవలను ఆయన స్మరించుకున్నారు. దేశ రాజకీయాల్లో అటల్ జీ ఆదర్శ నాయకుడిగా నిలిచారని, ఆయన విలువలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు నీరుకొండ ఉషారాణి పాల్గొని వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యువతకు ఉపాధి మహిళలకు ఆర్థిక స్వాలంబనే లక్ష్యం

**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష**

**రాజయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్**



**పెద్దపల్లి,మార్చి 01:(పిసిడబ్ల్యూన్యూస్):** నియోజకవర్గంలోని యువతకు మరియు మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించడమే ధ్యేయంగా అడుగులు వేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో రీసెట్ సంస్థకు చెందిన ప్రీతి, ఉదయ్ తమ తండ్రి పీఈటి రాజయ్య స్మారకర్థం నూతనంగా నెలకొల్పిన రాజయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్ అండ్ ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ను ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిఫెన్స్, బ్యాంకింగ్,రైల్వే రిక్రూట్‌మెంట్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ఇటువంటి సంస్థలు ఎంతో దోహదపడతాయని,నిర్వాహకుల కృషిని అభినందించారు.అనంతరం బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకున్నానని పేర్కొన్నారు.పెద్దపల్లిలో నిజమైన మార్పు రావాలంటే మహిళలకు ఉపాధి కల్పించడం మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా,యువతలో కూడా ఒక తపన,యూనిటీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.గతంలో తాము చేపట్టిన డేటా సైన్స్ ప్రోగ్రామ్ ద్వారా సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక నిపుణులను పిలిపించి శిక్షణ ఇవ్వడం ద్వారా,నెలకు 500 ట్యూషన్లు చెప్పుకునే ఒక సాధారణ ముస్లిం విద్యార్థిని నేడు ఏడాదికి రూ.5 లక్షల ప్యాకేజీ పొందే స్థాయికి ఎదిగిందని ఆమె వివరించారు.శిక్షణ పొందిన 120 మంది విద్యార్థులు నేడు ఎంఎన్‌సి కంపెనీలలో ఐటీ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని అన్నారు. యువత అవసరాలను బట్టి మూడు విభాగాల్లో శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఆమె గుర్తించారు.ప్రభుత్వ ఉద్యోగాలు,ఐటీ రంగాలు,మరియు నాన్-ఐటీ,వ్యాపార రంగాలలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు.పెద్దపల్లిలోనే నిరంతరం ఇటువంటి శిక్షణలు అందేలా వివిధ ఎన్జీవోలు మరియు కంపెనీ సీఈఓలతో చర్చిస్తున్నామని,యువతను బిజినెస్ ఓనర్లుగా మార్చడమే తమ లక్ష్యమని ఉష వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఫిట్ అండ్ ఫ్యూచర్ అధ్యక్షుడు మచ్చా రాహుల్, ఉపాధ్యక్షుడు కల్వల చరణ్,స్వచ్ఛంద సంస్థ రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి సుజిత,ది లైబ్రరీ కంపెనీ సీఈఓ చంద్ర,సుల్తానాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ చిరంజీవి,ఆర్‌ఎఫ్ సీఎల్ హెచ్.ఆర్.సోమనాథ్, డాక్టర్ సురేందర్,మున్సిపల్ కౌన్సిలర్ కమల్,తోట ప్రణీత భూపతి,డేటా సైన్స్ పూర్వ విద్యార్థి రవికిరణ్,బీసీ జేఏసీ నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేను మాట నిలబెట్టుకున్నా: కాంగ్రెస్‌ను నిలదీయండి

- ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులేవి?
- హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్ ను మించిపోయిన రేవంత్ రెడ్డి
- గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గాంధీ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గుచేటు
- పంచాయతీ ఎన్నికలైన వెంటనే కేంద్రం గ్రామాలకు నిధులు మంజూరు చేసింది
- గ్రామాల అభివృద్ధి పనులకు నయాపైసా ఇయ్యని రాష్ట్ర ప్రభుత్వం
- వీళ్లా గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేది
- గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సహకం అందజేసిన కేంద్ర మంత్రి బండి







**కరీంనగర్ జిల్లా,మార్చి01(పీసీడబ్ల్యూ న్యూస్):** బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఈరోజు ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ "భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా."అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా ఇయ్యలే."అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. "హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి. కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా."అని పిలుపునిచ్చారు."రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్ధతిలో పైసలిచ్చేందుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే, గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది?"అని ఆ ప్రకటనలో విమర్శించారు.

# ఘనంగా ఏబిసి కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్,మార్చ్01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు కరీంనగర్ అల్కాపూర్ లోని శ్రద్ధ ఇన్ బాంకెట్ హాల్‌లో ఘనంగా జరిగాయి. చిన్నారుల ఆటపాటలతో, సాంస్కృతిక ప్రదర్శనలు,కరాటే ప్రదర్శనలు, స్కిట్‌లు, ఫ్యాన్సీ డ్రెస్ వాకింగ్ వినోదాత్మక ప్రదర్శనలతో సహా వివిధ రకాల రంగురంగుల కళ సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు చిన్న జీయర్ స్వామి శిష్యులతో,విశిష్ట అతిథుల సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ లుపడిశెట్టి వసంతలక్ష్మి బూమయ్య ,మాసం గణేష్, వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు (మానకొండూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు), డాక్టర్లు మనీష్, ఎజ్జగిరి శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, సదా చారి (ఎండి, సుమన్ టీవీ కరీంనగర్), సామాజిక కార్యకర్త రాము దంపేటి ప్రత్యేక విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కరస్పాండెంట్ మనోజ్ కుమార్ వేడుకలో అతిథులందరినీ ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు.

# కరాటే పోటీల్లో మోడరన్ హైస్కూల్ విద్యార్థుల అద్భుత విజయం

- గోల్డ్ మెడల్ సాధించిన మంథన్ గైక్వాడ్, హర్షవర్ధన్
- అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలి

**హైదరాబాద్ మార్చి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కాటేదాన్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో మోడరన్ హై స్కూల్ మంథన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోటీల్లో మంథన్ గైక్వాడ్, ఈ. హర్షవర్ధన్ అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించి బంగారు పతకాలు సాధించి ప్రథమ స్థానాలు దక్కించుకున్నారు.వారి విజయం పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని యాజమాన్యం తెలిపింది. క్రమశిక్షణతో కూడిన సాధన, కోచ్ సుధాకర్ సమర్థవంతమైన శిక్షణ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా ముత్యం రెడ్డి, సచ్‌దేవి,ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న విద్యార్థులనుఅభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలో విజేతలకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు.




## చౌడేపల్లి మండలంలో చిరుత సంచారం.. చిరుత దాడిలో దూడ మృతి..



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** చౌడేపల్లి మండలంలో చిరుత సంచారం కలకలం రేపుతుంది. చిరుత దాడిలో దూడ మృతి చెందిన ఘటన మండలంలోని పందిల్లపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన గిరి అనే రైతుకు పశువుల మంద ఉంది. ఈ క్రమంలో పశువులను మేత కోసం పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో తీసుకెళ్లి తిరిగి వచ్చేవాడు. అడవిలో పశువులు మేస్తుండగా మందపై చిరుత దాడి పాల్పడిందని రైతు గిరి తెలిపారు. ఈ దాడిలో ఓ దూడ మృతి చెందినట్లు ఆయన అన్నారు. తరచు చిరుత అడవిలోకి వచ్చి పశు సంపదను నాశనం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిరుత పులి దాడిపట్ల గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని చిరుత పులి దాడుల నుంచి పశుసంపదను కాపాడాలని రైతుల కోరుతున్నారు.

## విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా కల్చరల్ ఫెస్ట్






**కల్లూరు, మార్చి1 (పిసి డబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధి విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ 33 వ వార్షికోత్సవం సందర్భంగా కల్చురల్స్ పెస్ట్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాల నుండి పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి జరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, బీరెల్లి మాధవ్ ,నాయకులు యాస శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుగువాసి ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం జయప్రదం చేయాలి

**రాజంపేట పార్లమెంటు టిడిపి సెక్రెటరీ పర్వీన్..**



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా సుగువాసి ప్రసాద్ బాబు సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పర్వీన్ కోరారు. మదనపల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు జరుగునున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి జనార్దన్ రెడ్డి పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజంపేట పార్లమెంటు టిడిపి సెక్రెటరీ పర్వీన్ కోరారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- **ఉప్పల్ నియోజకవర్గం నాచారం కేంద్రంలో గౌరవప్రదంగా నిర్వహణ....!!**
- **ఏబీసీడీ వర్గీకరణ సాధనలో అమరవీరుల త్యాగాలు స్మరణ**



**ఉప్పల్ మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం కేంద్రంలో మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీపప్రజ్వలన చేసి, రెండు నిమిషాల మౌనం పాటిస్తూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అంతటా భావోద్వేగభరిత, గౌరవప్రద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగ ఫలితంగానే ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆవిర్భావం నాటి నుంచి సాగిన ఉద్యమం ఎన్నో అడ్డంకులను అధిగమించి విజయాలను సాధించిందని గుర్తుచేశారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి ఆశయాలను సాకారం చేయడమే నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కోరపాక అంజి మాదిగ, జై భీం వ్యవస్థాపకులు నల్ల బాబు, ఎంజెఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, సీనియర్ జర్నలిస్టు ఎల్ల సంతోష్, గజ్జెల రాంచందర్, శివ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానికులు హాజరై అమరవీరులకు నివాళులు అర్పించారు.

# నాగోల్‌లో నీటి లీకేజ్‌తో వ్యాపారాలు స్థంభనం

**మూసీ నది వంతెన సమీపంలో మూడు నెలలుగా తీవ్ర ఇబ్బందులు....!!**

**గిరిరాజు రాజస్థాన్ మార్బిల్స్ ప్రొప్రైటర్**





**హైదరాబాద్ మార్చి 01 (పి సి డబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని నాగోల్ పాయింట్ వద్ద, మూసీ నది వంతెన సమీపంలో గత మూడు నెలలుగా నీటి లీకేజ్ మరియు డ్రైనేజీ లైన్ సమస్య తీవ్రంగా కొనసాగుతోంది. గోడౌన్ ముందుభాగంలో భారీ గుంత ఏర్పడటంతో లోపలికి, బయటికి రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రజలు ప్రాణాల్ని పణంగా పెట్టి గుంతను దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై రాజస్థాన్ మార్బిల్స్ ప్రొప్రైటర్ గిరిరాజు మాట్లాడుతూ, నీటి లీకేజ్ కారణంగా నా గోడౌన్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. గత మూడు నెలలుగా వ్యాపారం పూర్తిగా స్థంభించింది. అద్దె, సిబ్బంది జీతాలు, కూలీల వేతనాలు చెల్లించాల్సి వస్తున్నప్పటికీ ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను” అని వాపోయారు. స్థానిక వ్యాపారులు మరియు ప్రజలు ఈ సమస్య ఎప్పుడైనా పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి లీకేజ్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న హోంగార్డ్ BVR రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడెం చుంచుపల్లి మండలం, గౌతమ్ పూర్ లో నివాసం ఉండే వృద్ధ దంపతులు జీడి దుర్గయ్య, పోచమ్మ. వీరికి ఓ కొడుకు, కుమార్తె ఉన్నారు. ఇరువురికి పెండ్లిండ్లు అయ్యాయి. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యతను వదిలి కొడుకు తన ఆచూకీ కూడా తెలియకుండా ఎక్కడో బ్రతుకుతున్నాడు. ఏ ఆధారం లేని వృద్ధ దంపతులు చిన్నా చితక పనులు చేస్తూ జీవనం సాగించేవారు. కాగా పోచమ్మ పక్షవాతంతో మంచాన పడింది. ఆమె ఆలనా పాలనా భారం మొత్తం దుర్గయ్య పైనే పడింది. దుర్గయ్యకు కూడా రెండు మోకాళ్లు పని చేయకపోవడంతో లేచి నిలబడి నడవడం సైతం కష్ట సాధ్యంగా మారింది. ప్రభుత్వం అందించే రూ.2 వేల పింఛనే వీరి జీవనాధారం. దాతలెవరైనా స్పందించి ట్రై సైకిలు అందించాల్సింది గా దుర్గయ్య, అలాగే పలువురు గ్రామస్తులు కోరారు. మరుసటి రోజు సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన మీూ సెక్షన్ లో ఏ ఆర్ డి ఎస్ పి డ్రైవర్ హోంగార్డ్ దీ= రాజు జీడి దుర్గయ్య పోచమ్మ లకు ఆసరాగా నిలిచారు. కన్నకొడుకే వద్దని వదిలేసిన తల్లిదండ్రులని రాజు మానవత్వంతో అతని మిత్రులు సహకారంతో ట్రై సైకిల్ మరియు ఒక నెలకి సరిపోను నిత్యవసర సరుకులు. బియ్యం దుప్పట్లు ఏ .ఆర్. డి. ఎస్ .పి . కే సత్యనారాయణ చేతుల మీదగా అందజేయడం జరిగింద వృద్ధ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీ మరియు పలువురు అధికారులు బీ వీ ఆర్ రాజు ని అభినందించారు.

# ఏటూరునాగారంలో కోలాటం జాజిరాట ఆటలతో పండుగ కళకళ



**ములుగు జిల్లా మార్చి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని పల్లె గ్రామాలు ఈ పండుగ సీజన్‌లో యువత ఆటపాటలతో సందడిగా మారాయి. గ్రామాల్లోని యువకులు కోలాటం, జాజిరాట ఆటలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మలుస్తున్నారు. సంప్రదాయ కోలాటం నృత్యంతో పాటు వింత వింత పాటలు, రాజకీయ వ్యంగ్య గీతాలు, జానపద రాగాలతో యువత ఆడుతున్న జాజిరాట ఆటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రాత్రివేళల్లో గ్రామ వీధులన్నీ ఆటపాటలతో మారుమోగుతూ, చిన్నారుల నుంచి పెద్దల వరకూ అందరికీ ప్రత్యేక వినోదాన్ని అందిస్తున్నాయి. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ కళారూపాలను కాపాడుతూ యువత ఈ విధంగా కోలాటం, జాజిరాట ఆటలను నిర్వహించడం ప్రశంసనీయం అని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఆధునికతకు లోనవుతున్న నేటి తరంలోనూ పల్లె సంప్రదాయాలను నిలబెట్టేలా యువత ముందడుగు వేయడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏర్పడిన ఈ ఉత్సాహభరిత వాతావరణం ప్రజల్లో ఆనందం, ఐక్యతను పెంచుతూ ఏటూరునాగారం మండలానికి ప్రత్యేక శోభను తెచ్చిపెడుతోంది.

# మఠాలు, పీఠాలపై దాడులు సహించం

**వీహెచ్ పీ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి**

**ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరిక**


**మఠంపై దాడులకు దిగడం హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరచడమే..!**

**స్వామీజీలను అవమానించేలా చర్యలు చేపట్టడం తీవ్ర అభ్యంతరకరమని ఆక్షేపణ**

**పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్**



**హైదరాబాద్ మార్చి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని మఠాలు పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి తో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు. శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సాహిత్యం సమాజాన్ని చైతన్యవంతం చేస్తుంది

**- ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు**

**- వైభవంగా 'అక్షరాలతోవ' 8వ వార్షికోత్సవ వేడుకలు**

**- కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం**














**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా.. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళారంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమోంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు ఆర్ఎస్ఎస్ ప్రస్థానం: ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి...





**తిమ్మాపూర్,మార్చ్01(పీసీడబ్ల్యూ న్యూస్):** బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రస్థానం కొనసాగించి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి తెలిపారు. ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శాఖల సాంఘీక్ కార్యక్రమం నుస్తులాపూర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయత భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హేడ్గేవార్ కొందరు యువకులతో కలిసి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ ను ప్రారంభించారన్నారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం ““డాక్టర్ జి“గా ప్రసిద్ధి పొందిన హెడ్గే వార్ ఎంచుకున్న ఆశయమన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశ హితం కోసమే పనిచేసిందన్నారు. స్వాతంత్రానంతరం ఆర్ఎస్ఎస్ మూడు సార్లు నిషేధానికి గురైందని, మహాత్మా గాంధీ హత్య అనంతరం, ఎమర్జెన్సీ కాలంలో, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం నిషేధానికి గురైన సంస్థ శక్తి మంతమైందే తప్ప వెనుకంజ వేయలేదన్నారు. లక్షల శాఖలు నిర్వహిస్తూ తన భావజాలాన్ని దేశంలో మారుమూల ప్రాంతాల వరకు వ్యాపింప చేసుకుంటూ ముందు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ ఖండ, ఉపఖండ స్వయం సేవకులు సాంఘీక్ కార్యక్రమంలో పాల్గొని వ్యాయామం, క్రీడలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సమరసాత సహా కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, ఖండ కార్యవాహ, ఆవుల కుమార్ జి ,ధరిపెల్లి నరసింగరావు, కోయడ రవిచంద్ర,గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తిమ్మాపూర్ స్వయం సేవకులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం**

**ఖమ్మంలో గడ్డపార రాజ్యం.. అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత!**

**కోర్టు ఆదేశాలు బేఖాతరు.. 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం.**

**మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం.**






**ఖమ్మం, ప్రతినిధి మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మీ అనిత, రవి గౌడ్, కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర ప్రభ వాహనంపై ఊరేగిన శ్రీవారు






**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చ్ 1 ( పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగునూరు పట్టణ పరిధిలోని కోనేటి వద్ద వెలిసి ఉండు శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి తాండవ కృష్ణుడు అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి చంద్ర ప్రభ వాహనం పై పుర వీధులలో తిరుగుతూ భక్తులకు కటాక్షించారు. మంగళ వాయిద్యాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి భజన కోలాట బృందాలు భజన, కోలాటాలు, డప్పు వాయిద్యాలు నడుమ స్వామి వారు పట్టణ పురవీధుల్లో ఊరేగారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆలయంలో గోవింద నామాల పుస్తక ప్రతులను భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తాదులు పాల్గొన్నారు.

## పట్టణంలో క్రాకర్స్ విక్రయాలకు అనుమతులు లేవు: విక్రియాలు చేపడితే కేసులు తప్పవు: సిఐ సుబ్బరాయుడు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు మార్చి ఒకటి, (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలో క్రాకర్స్ విక్రయాలకు అధికారిక అనుమతులు లేవని సిఐ. సుబ్బారాయుడు మీడియాకు తెలిపారు. అక్రమంగా టపాకాయల క్రయవిక్రయాలకు పాల్పడిన, టపాకాయలు నిల్వ ఉంచిన పోలీసులకు సమాచారం తెలపాలని ఆయన కోరారు. టపాకాయలు అక్రమంగా ఉంచిన లేక విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అంబేద్కర్ సెంటర్‌లో జ్ఞాన మూర్తులకు పూల మాలలు



**ప్రాబ్లమ్ అఫ్ రుపీ, అంబేద్కర్**

**మహిళా హక్కుల ప్రదాత, అంబేద్కర్**

**అందరికి ఓటు హక్కు, అంబేద్కర్**

**ఎనిమిది గంటల పని, అంబేద్కర్**

**ముఖ్య అతిథి నరేంద్ర కుమార్ ( అంబేద్కర్ ఆశయ వాది )**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 1, (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ దమ్మాయిగూడ డివిజన్ లోని అహమ్మద్ గూడా, డబుల్ బెడ్ రూమ్ మరియు రాజీవ్ గృహ కల్ప లోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగే ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమనికి సభ అధ్యక్షులు ఉల్లి సురేష్ అధ్యక్షతన భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ ల ఐదవ వారం పూలమాల కార్యక్రమ నికి ముఖ్యతిదీ గా హాజరైన ఎం నరేంద్ర కుమార్ చీఫ్ మేనేజర్ ( తీవ్స ) ఎస్ బి ఐ, ప్రముఖ అంబేద్కర్రు సోషల్ వర్కర్, బెంగుళూరు ప్రసాద్ అంబేద్కర్ వాది ఆ మహానుబావులకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోలు గా నిలిచారని మన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా శ్రమించారాని అన్నారు ఆకలి,అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు అని అన్నారు తాను లండన్ లో చదువు కునే సమయం లోనే ప్రాబ్లమ్ అఫ్ రుపీ తీసెస్ రాశారు అంబేద్కర్, అదే ఇప్పుడు ఆర్ బి ఐ గా చలామణి ఔతుంది అని అన్నారు ఆస్తి, చదువు పురుషులతో సమానంగా మహిళాలకు హక్కుల కల్పించారు అంబేద్కర్ ఆస్తి తో సంబంధం లేకుండా వయోజనుల అందరికి ఓటు హక్కు కల్పించారు అంబేద్కర్భారత దేశంలో పదనాల్గు గంటల పని దినాలను ఒక మనిషి శరీరానికి ఉపషామానాన్ని గుర్తించి ఎనిమిది గంటల పని దినంగా చట్టం చేసిన అంబేద్కర్ ఇలా చెప్పుకుంటూ పోతే సముద్రన్ని కొలమానం చేయవచ్చు కానీ భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్,, భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జ్ఞానన్ని కొలమానం చేయడం అసాధ్యం అన్నారు అంబేద్కర్ ఇంత జ్ఞాన వంతులు కావడానికి తన పిల్లల్ని త్యాగం చేసి నా జాతి పిల్లలు అందరు నబిడ్డలే అని దృఢ సంకల్పం తో ఎన్ని ఇబ్బందులు వచ్చిన జాతి కోసం అంబేద్కర్ కు పూర్తి సహకారాలు అందించిన మన అందరి మాత రామమయి కి ( రామబాయ్ ) జాతి మొత్తం రుణపడి ఉన్నది అని అన్నారు. బాబా సాహెబ్ కలల పంట భారత రాజ్యాంగం పట్టుకొని అణగారిన వర్గాలకు మాజీ ఉప ప్రధాని డాక్టర్,, బాబు జాగ్జీవన్ రామ్ భారత పార్లమెంట్ లో ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారు అని అన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు మీద ఎస్ సి, ఎస్ టి, బి సి మైనార్టీ లు కలిసి అంబేద్కర్ సంఘం పెట్టి వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే ఈ గొప్ప కార్యక్రమం లో మేము భాగస్వాములం అవడానికి మాకు అవకాశం కల్పించి ఫోన్ ద్వారా ఆహ్వానం పలికిన మాజీ కౌన్సలర్ అంబేద్కర్ సంఘం ముఖ్య సలహా దారుడు మంగళపురి వెంకటేష్ కు ధన్యవాదములు అన్నారు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డాక్టర్,,గోల్లూరి రాజు మాట్లాడుతు ఈ మా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగే పూల మాల కార్యక్రమనికి పిలువగానే ఆరోగ్యం లెక్క చేయకుండా వచ్చి మాకు మహానుబావుల గురించి తెలియని ఎన్నో విషయాలు తెలియ చేశారు ధన్యవాదములు చూపులుతూ ఆయనను శాలువాతో సత్కరించారు అలాగే మీరు చేసే ప్రతి కార్యక్రమనికి మా అంబేద్కర్ సంఘం ఎల్లపుడు మీవేంటే ఉంటామని సంఘం తరుపున హామీ ఇస్తున్నాను అని చెప్పుతూ మరో అతిధి బెంగుళూర్ ప్రసాద్ తన కంటికి ఆపరేషన్ ఐనప్పటికి ఈ కార్యక్రమనికి హాజరు ఐనరు అంబేద్కర్ కార్యక్రమం అంటే వయసు తో సంబంధం లేకుండా పరుగులు తీశారు ఆయనకు ధన్యవాదములు చెప్పారు ఈ కార్యక్రమంలో బోడ నరేష్ దమ్మాయి గూడ డివిజన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ అంబేద్కర్ సంఘం ముఖ్య సలహా దారులు పులిక తిరుపతి,సలహా దారులు బందెల స్వామి,మాదాసు రవి, రాజ్ కుమార్, జిల్లా నర్సిమ్మ ఉపాధ్యక్షులు ఈగ రాజు ముదిరాజ్, యూనిస్ బాయ్,పాడుగుల రూప చంద్రమౌళి, వర్కింగ్ ప్రసిడెంట్ ఎల్లయ్య,బొల్లం పాండు, కమిటీ సభ్యులు ఎం డి ఖాదీర్ బాయ్, దాస్, దొమ్మటి నర్సింగరావు, జనరల్ సెక్రటరీ సందీప్, రామకృష్ణ, కోశాధికారి గాలి సురేష్ మరియు పాడుగుల చంద్రమౌళి( స్వేరో ) కాలనీ వాసులు హాజరై కార్యక్రమం విజయవంతం చేసారు.

# అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి.. ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు

**కులం కంటే గుణమే మిన్న.. విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన**

**అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం.. మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన**

**తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు.. పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం**

**క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం.. తన రాజకీయ ప్రస్థానాన్ని నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు.**







**ఖమ్మం, ప్రతినిధి మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు. ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శనశాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్, రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూ రు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో కోటి రూపాయలతో ఆధునిక కూరగాయల మార్కెట్ పనుల పరిశీలన చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా,మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం పట్టణ కేంద్రంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఆధునిక కూరగాయల మార్కెట్ పనులను రాష్ట్ర మంత్రి సీతక్క శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏటూరునాగారం ప్రాంత రైతులకు, కూరగాయల వ్యాపారులకు ఈ ఆధునిక మార్కెట్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం, సౌకర్యవంతమైన షెడ్లు, తగిన మౌలిక సదుపాయాలతో మార్కెట్‌ను నిర్మించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన పనులు చేపట్టి నిర్ణీత కాలంలో పూర్తిచేయాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంటజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న,రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్,కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా,జిల్లా నాయకులు గౌస్, ఏటూరునాగారం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్ష్మీ,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు మంత్రి సీతక్క చొరవకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ మార్కెట్ పూర్తయితే పట్టణానికి మరింత అభివృద్ధి చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

# వెలుగుమట్ల నిర్వాసితులకు తక్షణమే ఇళ్లు నిర్మించాలి

**• ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాల వారికి ఖమ్మంలోనే గృహాలు మంజూరు చేయాలి • తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్**





**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తూ ఇటీవల ఇళ్లు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి ఖమ్మంలోనే శాశ్వత గృహాలు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వాసిత కుటుంబాల వారిని ఆదివారం పరామర్శించిన ఆయన, వారి కష్టాలకు అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. ఉపాధి కోసం గత 1015 సంవత్సరాలుగా ఖమ్మం నగరానికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాల వారు కిరాయిలు చెల్లించలేక వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా, వాటిని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడం తీవ్ర అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డున పడిన ఈ కుటుంబాలను వెంటనే ఆదుకుని ఖమ్మంలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు బాధితుల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా నాయకులు జంగం నాగేష్, పడిశాల వెంకన్న, కనక పూడి వీరస్వామి, సురేష్, మధు, రామకృష్ణ, వెంకయ్య, గురవయ్య, ఉష, వెంకమ్మ, మరియమ్మ, ఎల్లమ్మ, రజిని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు పేదోడి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం





## మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి : మంత్రి సీతక్క

**ములుగు జిల్లా,మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదవారి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అలాగే ఏటూరునాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.పేదవాడి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయంఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, పేదవారి కలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అలాగే గ్రామ పరిధిలో 16 కోట్ల రూపాయల నిధులతో జంపన్న వాగుపై అత్యంత నాణ్యత ప్రమాణాలతో పటిష్ట వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణం అందించనున్నట్లు వెల్లడించారు.కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున, మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతాల్లో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ములుగు జిల్లాను ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తోందని, ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీఅనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి ఏటూరునాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని, బాల్య వివాహాలకు పాల్పడితే జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్. సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయం ఇవ్వకుండా ఇల్లు కూల్చడం దారుణం

**• భూదాన బాధితులకు న్యాయం చేయాలి • వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యమని, పేదల ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుమట్లలో పేదల ఇళ్లను ముందస్తు నోటీసు లేకుండా తెల్లవారుజామునే కూల్చివేయడం దారుణమని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వెలుగుమట్ల భూదాన బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం సంఘం జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భూదాన భూములు పేదల హక్కుల భూములని, అలాంటి భూములపై ఇళ్లు కూల్చి వారిని బలవంతంగా తరలించడం అమానుషమన్నారు. బాధిత కుటుంబాలకు అదే ప్రదేశంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న కుల వివక్ష ఘటనలో పసిపాప మృతి చెందడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లాకప్ డెత్‌కు గురైన రాజేష్ కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు సంఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని ఆమె కోరారు. రాష్ట్రంలో కూల్చివేతలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని, ప్రజాస్వామ్యానికి బదులుగా నియంతృత్వ ధోరణులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.స్పందన, జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి, జిల్లా కార్యదర్శి జర్పుల సుభద్ర, జిల్లా సహాయ కార్యదర్శి బి.త్రివేణి, నాయకులు నల్ల నాగమణి, ప్రమీల, ఝాన్సీ, విజయ, లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి స్ఫూర్తి డా.వ్యాసభట్టు శ్రీవాణి చౌదరికి మహిళా కీర్తిరత్న పురస్కారం



**హైదరాబాద్ మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మహనీయులను గౌరవించే ప్రత్యేక కార్యక్రమంలో డా. వ్యాసభట్టు శ్రీవాణి చౌదరిని 'మహిళా కీర్తిరత్న వుమెన్స్ ఎక్సెలెన్స్ అవార్డ్ 2026'తో సత్కరించనున్నారు. సమాజ సేవా రత్నం, మహిళా శక్తి ఆవిష్కర్త, తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్ & చైర్పర్సన్‌గా ఆమె అమూల్య కృషి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తోంది. సమాజంలో మహిళల హక్కుల కోసం అలలు రేకెత్తించిన డా. వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి నిజమైన మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారు. తెలంగాణలో మానవ హక్కుల సంరక్షణకు అంకితమైన ఆమె, ఫౌండర్ & చైర్పర్సన్‌గా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరాన్‌ను స్థాపించి, అనేక మహిళలు, బలహీన వర్గాలకు న్యాయం చేర్చేందుకు నిరంతరం పోరాడుతున్నారు. మార్చి 3, 2016న విజయవాడలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా మరియు శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా ఆమె ప్రతిభ, నిబద్ధత, సేవా స్ఫూర్తిని గుర్తించి ఈ జాతీయ పురస్కారానికి ఆమెను




ఎంపిక చేశారు."సమాజానికి స్ఫూర్తి దీపికలుగా వెలిగే డా.శ్రీవాణి చౌదరి లాంటి మహిళా మహనీయులను గౌరవించడం మా భాగ్యం" అని సవ్యసాచి గ్రూప్స్ నివేదిక పేర్కొంది. డా. వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి కనబరిచిన అసాధారణ ప్రతిభ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె అమూల్య కృషి ఈ పురస్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవలతో ప్రభంజనం సృష్టించిన శ్రీశ్రీకళావేదికతో కలిసి నిర్వహించే ఈ వేడుకలు మహిళా శక్తిని జాతీయ స్థాయిలో ప్రదర్శిస్తాయి. డా. వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి కేవలం హ్యూమన్ రైట్స్ పోరాటంతోనే పరిమితం కాలేదు. మహిళల హక్కులు, బాల్య అమాయకత్వం, అణగారిన వర్గాల సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించి, సమాజంలో మార్పు తీసుకువచ్చారు. ఆమె నాయకత్వంలో ఫోరం హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా వేలాది మందికి న్యాయం సాధించింది. ఈ కృషి సమాజానికి శాశ్వత స్ఫూర్తి. ఈ పురస్కారం డా. శ్రీవాణి చౌదరి సేవలకు తగిన గుర్తింపు మాత్రమే కాకుండా, తెలంగాణ మహిళల సామర్థ్యాన్ని దేశానికి చాటుతుంది. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె లాంటి మహాత్ములుమరేందరోముందుకురావాలని పిలుపునిచ్చారు.

# కార్మిక హక్కులపై దాడి చేస్తున్న పాలకుల విధానాలు

**- లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి**

**- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న చట్టాలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ పాలకులు కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలుతో శ్రమ దోపిడీ పెరిగి, పని భద్రత పూర్తిగా క్షీణించిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఏఐటియుసి జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా శింగు నర్సింహారావు మాట్లాడుతూ... లేబర్ కోడ్ల వల్ల కార్మికుల సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికులకు అన్యాయం జరిగినా న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశాలు లేకుండా చట్టాలను రూపొందించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. అనేక దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి, పది గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు పాలకులు సిద్ధమవుతున్నారని విమర్శించారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పిట్టల మల్లయ్య, జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్‌రావు, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల జులుంపై జాతీయ గిరిజన సంఘం తీవ్ర ఆగ్రహం

**ఈ అమానుష ఘటనను స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించిన కమిషన్.**

**ఇళ్లు కూల్చే హక్కు ఏ చట్టం ఇచ్చిందని నిలదీసిన జాతీయ గిరిజన సంఘం సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్.**

**బాధిత కుటుంబాలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించుకునేలా అనుమతి ఇవ్వాలని ఆదేశం**

**వారం రోజుల్లో నివేదిక ఇవ్వకపోతే ఢిల్లీకి పిలిపిస్తామని ఖమ్మం అధికారులకు అల్టిమేటం**





**ఖమ్మం, ప్రతినిధి మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా వెలుగుమెట్ల భూదాన భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల ఇళ్లను ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం పట్ల జాతీయ గిరిజన సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించిన సంఘం సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్.. ఆదివారం ఢిల్లీ నుంచి నేరుగా ఖమ్మం చేరుకుని బాధిత ప్రాంతాన్ని సందర్శించారు. కనీస వసతులు లేకుండా చెట్ల కింద కాలం వెళ్లదీస్తున్న బాధితుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**పన్నులు కట్టించుకుని బతుకులు కూలుస్తారా?** గత 15 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, రూ. 15,000 వెచ్చించి సౌర విద్యుత్ కూడా ఏర్పాటు చేసుకున్నామని బాధితులు ఆయన ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. పురపాలక సంఘం తమ ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించిందని, క్రమం తప్పకుండా పన్నులు కూడా వసూలు చేసిందని తెలిపారు. పన్నులు కట్టించుకున్న అధికారులే, తాము పనులకు వెళ్లిన సమయంలో కనీసం ఇంట్లోని వస్తువులు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఇళ్లను కూలగొట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

**ఇదేనా మీరు చెబుతున్న ఇందిరమ్మ రాజ్యం?** బాధితుల గోడు విన్న హుస్సేన్ నాయక్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మహానుభావుడు వినోబా భావే 80,000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సేకరించిన ఈ 62 ఎకరాల భూదాన భూమి చట్టప్రకారం పేదలకే చెందాలని స్పష్టం చేశారు. "ఇందిరమ్మ రాజ్యం" తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సింది పోయి ఉన్న ఇళ్లను కూలగొట్టడం కక్షసాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు (ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా) ఉన్నప్పటికీ, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన సుమారు 700 కుటుంబాలను రోడ్డున పడేయడం శోచనీయమన్నారు. మూసీ పేరుతో రాజధానిలో ఇళ్లు కూలగొడుతున్నట్లుగానే, ఇక్కడ కూడా అధికారులను అడ్డుపెట్టుకుని బడా బాబులు పేదల భూములను ఆక్రమించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

**అధికారులకు వారం రోజుల అల్టిమేటం** ముందస్తు సమాచారం లేకుండా పేదల ఇళ్లు కూల్చే అధికారం అధికారులకు ఏ చట్టం ఇచ్చిందని ఆయన నిలదీశారు. బాధితులకు తక్షణమే అదే స్థలంలో గుడిసెలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని, తాగునీరు, విద్యుత్ వసతులు పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను కఠినంగా ఆదేశించారు. ఈ ఘటనపై వారం రోజుల్లోగా జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని, నిర్లక్ష్యం చేస్తే ఢిల్లీలోని విచారణ సంఘం ముందు హాజరుకావాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు జాతీయ గిరిజన సంఘం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం: మంత్రి పొంగులేటి

**మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి**






**ఖమ్మం, ప్రతినిధి మార్చి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు. వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితుల అండగా బీఆర్ఎస్







**- నాలుగో రోజు అన్నదానం కొనసాగింపు:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు బీఆర్ఎస్ పార్టీ మానవీయ సహాయంతో బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరుసగా నాలుగో రోజు కూడా బాధితులకు భోజనాలు, మంచినీళ్లు అందజేశారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం బాధితుల హృదయాలను హత్తుకుంది. ఇల్లు కోల్పోయిన కుటుంబాలు తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో కనీస సదుపాయాల కోసం ఇబ్బందులు పడుతున్న వేళ, బీఆర్ఎస్ పార్టీ సమయానికి భోజనం, త్రాగునీరు అందిస్తూ మానవతా విలువలను చాటుతోందని బాధితులు అభినందించారు. తమ సమస్యలపై న్యాయపరమైన సహకారం కూడా అందిస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ధైర్యంగా నిలబడాలని భరోసా కల్పించారు. నాలుగు రోజులుగా తమకు దగ్గరుండి సేవలందిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీఏ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నాయకులు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**గంగాధర మార్చి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించిన ఎస్ ఎస్ సి 2000-2001 బ్యాచ్ వారు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్య బోధన చేసిన గురువులను శాలువతో విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం బ్యాచ్ కు చెందిన అకాల మరణం చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాల ద్వారా తమలో నూతన ఉత్సాహం వస్తుందని అన్నారు. అప్పటివలె చదువులు ఇప్పుడు లేవని పిల్లలు సెల్ ఫోన్ మైకంలో పడి తమ చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ విధంగా కాకుండా మా విద్యార్థుల పిల్లలను పోటీ పరీక్షలకు అనుగుణంగా క్రమశిక్షణతో పెంచి వారి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఎస్ఎస్సి 2000-2001 బ్యాచ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న సందర్భంలో ఎంతో క్రమశిక్షణతో ఉత్తమమైన విద్యను అధ్యాపకులు అందించడం ద్వారానే ఈరోజు వివిధ స్థాయిలలో తామున్నామని దీనికి కారణం మా గురువులే అని ఆనందం వ్యక్తం చేశారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న అనంతరం ఈరోజు ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.